క్రిస్మస్ కళ..


కూసుమంచిలోని చర్చి


విద్యుత్ దీపాలతో మౌంట్‌ఫోర్ట్ స్కూల్ చర్చి


మౌంట్‌ఫోర్ట్‌లో ప్రార్థనల కోసం అలంకరించిన దృశ్యం

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నగరంలోని చర్చిలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుద్దీపాలు, నక్షత్రాలు, పూలు, క్రిస్మస్ ట్రీలతో కాంతులీనుతున్నాయి. చర్చిల లోపల పాకలో ఏసుక్రీస్తు జననానికి సంబంధించిన బొమ్మలను పెట్టారు. అర్ధరాత్రి ప్రార్థనల అనంతరం క్రిస్మస్‌తో పాటు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్‌లు కట్ చేసి, బాణాసంచాలు కాల్చి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


పాకశాలలో బాల ఏసు ప్రతిమ


విద్యుద్దీపాలతో అలంకరించిన చర్చి కాంపౌండ్‌లోని సీఎస్ఐ చర్చి


చర్చికాంపౌండ్ చర్చి వద్ద ఏర్పాటు చేసిన స్టార్లు..


కూసుమంచిలోని చర్చి..

క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, 57వ డివిజన్ ఇన్‌చార్జ్ రుద్రగాని మాధవ్‌గౌడ్ కోరారు. మంగళవారం టూటౌన్ 57వ డివిజన్‌లోని 110వ, 111వ, 112వ, 113వ, 114వ, 116వ నంబర్లు కల్గిన పోలింగ్ బూత్ అధ్యక్షులను ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకుని దీనికి సంబంధించిన పత్రాలను ఖమ్మం జిల్లా రిటర్నింగ్ అధికారి గెంటల విద్యాసాగర్‌రావు, టూటౌన్, మండల రిటర్నింగ్ అధికారి అల్లిక అంజయ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జ్యోతుల యుగేంధర్, బూత్ అధ్యక్షులు ఉమా, కృష్ణవేణి, అబ్బూరి సతీష్‌చౌదరి, సాయికుమార్, కనుమర్లపూడి పద్మ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

హస్నాబాద్‌లో ఉచిత పశువైద్య శిబిరం


శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

తిరుమలాయపాలెం: మండలంలోని హస్నాబాద్‌లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు కృత్రిమ గర్భధారణ, చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు నిర్వహించి, దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్లేడ్ వీఏఎస్ డాక్టర్ షేక్ జానీ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఖాజా నతికుద్దిన్, గోపాలమిత్రులు తూమాటి శ్రీను, మట్టె వీరబాబు, నేలమర్రి నారాయణ, నాగేంద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం


నేలపట్లలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ వాణి

కూసుమంచి: ఆయిల్‌పామ్ సాగు లాభదాయకంగా ఉంటుందని, రైతులు ఈ సాగును చేపట్టాలని ఏఓ వాణి సూచించారు. మంగళవారం మండలంలోని నేలపట్ల, పోచారం గ్రామాల్లో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడెకరాల్లో పామాయిల్‌ను సాగుచేయొచ్చని, పెట్టుబడులు కూడా తక్కువేనన్నారు. సాగు చేపట్టిన నాలుగేళ్ల నుంచి 20 ఏళ్ల వరకు దిగుబడులు పొందొచ్చని, నికర ఆదాయం లభిస్తుందని అన్నారు. ఈ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలూ అందిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కూసుమంచిలో డ్రమ్‌సీడర్ ద్వారా నేరుగా వరి విత్తే పద్ధతిని ఏఓ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు ప్రియాంక, వంశీకృష్ణ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పుష్ప 2
వినోద	ముఫాసా
సాయిరాం	విడుదల పార్ట్ 2
ఆదిత్య	పుష్ప 2
శ్రీనివాస	బచ్చలమల్లి
సినీ గెలాక్సీ	యూఐ

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	3
వంకాయ	34		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	34		20
కాకర	48	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	48	తోటకూర	3
దొండ	60		20
పొట్లకాయ	50	గోంగూర	4
చిక్కుడు	40		40
గోరుచిక్కుడు	54	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		40
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	48		25
క్యాప్సికం	68	-ఖమ్మం వ్యవసాయం	

నిరుపేదలకు క్రిస్మస్ కానుకలు


తిరుమలాయపాలెం: సుబ్లేడులో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ జగదీష్


నేలకొండపల్లి: రాయగూడెంలో కేక్ కట్ చేస్తున్న దయాకర్‌రెడ్డి

తిరుమలాయపాలెం/నేలకొండపల్లి: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడులో మదర్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు మందడి ఇజ్రాయిల్, కార్యదర్శి గండమల్ల ఏసయ్య ఆధర్యాన అందించిన దుస్తులను మంగళవారం మండల ఎస్‌ఐ కూచిపూడి జగదీష్, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే నేలకొండపల్లి మండలంలోని రాయగూడెంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా సీఎంఆర్‌ఎఫ్ అందిస్తామన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్నాలకు రైతుల ఖాతాల్లో బోనస్ నగదు కూడా జమ అవుతున్నట్లు తెలిపారు. భూభారతి ద్వారా త్వరలోనే రైతులందరికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం పాన్నేకల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నాయకుడు మాల పోలు గోపీకృష్ణ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, రెడబోతు గోపీరెడ్డి, గుగులోత్ గబ్రూనాయక్, మాలోత్ బావ్‌సింగ్, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, వైద్యాధికారి చందన, నాయకులు రాంబాబు, లక్ష్మయ్య, శ్రీనివాసరావు, సత్యనారాయణ, వేణు, హరి తదితరులు పాల్గొన్నారు.


సాగర్ కాల్వపై వంతెన నిర్మించాలి

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 7వ డివిజన్ డబుల్ బెడ్ రూంల సముదాయం నుంచి శ్రీశ్రీ సర్కిల్ వద్ద బైపాస్‌పైకి చేరుకోవడానికి గతంలో తీసిన 60 అడుగుల రోడ్డును పునరుద్ధరిస్తూ శ్రీశ్రీ సర్కిల్ వద్ద సాగర్ ప్రధాన కాల్వపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం నాయకులు కోరారు. మంగళవారం స్థానికులతో కలిసి నాయకులు ఆ ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంగా ఎర్ర శ్రీకాంత్, వై.విక్రం, డి.తిరుపతిరావు మాట్లాడారు. గత ప్రభుత్వం టేకులపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో 1,200 కుటుంబాలు నివాసం ఉంటుండగా.. అందులో లక్ష్మీనగరానికి చెందిన వారే 600 కుటుంబాలు ఉన్నందున బ్రిడ్జి నిర్మాణం చేపడితే సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు సుమారు 2 కిలోమీటర్ల దూరంలోని టేకులపల్లి బ్రిడ్జి మీదుగా ఇరుకురోడ్డులో రావాల్సి వస్తున్నందున ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి రమ్య, ఎం.ఏ.జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, ఎస్.కే.మీరా, పోతురాజు వెంకటి, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, భూక్యా శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్, చింతల రమేష్, వేదగిరి మురహరి తదితరులు పాల్గొన్నారు.

ఆరేళ్ల తర్వాత కుటుంబం చెంతకు..

ఖమ్మంఅర్బన్: సుమారు ఆరేళ్ల క్రితం తప్పిపోయిన ఓ వృద్ధురాలు మంగళవారం ఆమె కుటుంబ చెంతకు చేరింది. చావుకు సిద్ధపడిన ఆమెను డయల్ 100 ద్వారా అన్నం ఫౌండేషన్ సభ్యులు అక్కున చేర్చుకుని వివరాలు సేకరించాక ఫౌండేషన్ బాధ్యులు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. భద్రాది కొత్తగూడెం జిల్లా హేమచంద్రాపురానికి చెందిన దారెల్లి అంజమ్మ అనే వృద్ధురాలికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 30 ఏళ్ల క్రితం భర్త మృతి చెందాడు. ఆరేళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన సోమవారంరాత్రి కొత్తగూడెం నుంచి రైలులో సింగరేణి మండలం గాంధీనగర్ రైల్వేస్టేషన్‌లో దిగి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించగా.. స్థానికులు కాపాడి డయల్ 100కు ఫోన్ చేశారు. తాను ఒంటరినని చెప్పడంతో కారేపల్లి పోలీసుల సూచన మేరకు అన్నం ఫౌండేషన్‌కు తరలించారు. ఆతర్వాత ఫౌండేషన్ బాధ్యులు అన్నం శ్రీనివాసరావు వివరాలు సేకరించి ముదిగొండ మండలం బాణాపురంలో ఉంటున్న ఆమె పెద్ద కుమార్తె వెంకటరమణకు అప్పగించారు. ఆరేళ్ల క్రితం తప్పిపోయిన అమ్మను తీసుకొచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

అమిత్‌షా వ్యాఖ్యలు సరికాదు


నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్పీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం జెడ్పీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద తెలంగాణ బంజర ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా శోభన్ నాయక్ ఆధ్వర్యాన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ రిజర్వేషన్ తీసుకురాకపోతే చట్టాలు, పదవులు మరేవి ఉండేవేకాదని, అలాంటి మహానుభావుడిని అవమానపరిచేలా మాట్లాడడం హేతుబద్ధమైన చర్యగా భావిస్తున్నామన్నారు. వెంటనే ఆ మాటలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవ్, లచ్చు, రాముల, కిషన్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జెడ్పీలోని అంబేడ్కర్ విగ్రహం వద్దే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని బీఎస్పీ ఆధ్వర్యాన నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేశ్వరావు, ఉపేందర్ సాహు, ఇన్‌చార్జ్‌లు పుల్లయ్య ,శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా కార్యదర్శి పల్లెపొంగు విజయ్‌కుమార్, బి.ఉపేందర్,దారెల్లి రమేష్, మట్టె నాగేశ్వరరావు, గంధం వంశీ, ఆఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓకు వినతి


వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: ఖమ్మం బిలీఫ్ ఆస్పత్రి డాక్టర్ మువ్వా శ్రుతిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం ఆధ్వర్యంలో మంగళవారం డీఎంహెచ్‌ఓ కళావతిబాయికి వినతిపత్రం అందజేశారు. కూసుమంచి మండలం గూడూరుపాడుకు చెందిన ఓ మహిళకు బిలీఫ్ ఆస్పత్రిలో ఇటీవల బాబు జన్మించాడు. ఏడు నెలలకే పుట్టడంతో బాక్స్‌లో పెట్టి చికిత్స చేశారు. అనంతరం బాబును హైదరాబాద్ తరలించినప్పటికీ.. బిలీఫ్ యాజమాన్యం ఇంకా తమ ఆస్పత్రిలోనే బాబుకు చికిత్స చేస్తున్నట్లు వీడియో రూపొందించి, సోషల్ మీడియాలో పోస్టు చేశారని తెలిపారు. ఇలా చేయడంపై ఖమ్మం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వీరభద్రం చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ శాసనాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలి


అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి పంటల క్రయ విక్రయాలు పూర్తిస్థాయిలో జరిగేట్లు చూడాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య కోరారు. ఈమేరకు మంగళవారం ఏఐయూకేఎస్ నాయకులతో కలిసి అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అచ్చయ్య మాట్లాడుతూ.. మార్కెట్‌కు అనుసంధానంగా నలుదిక్కుల నుంచి జాతీయ రహదారులు ఉన్నందున రవాణా సౌకర్యం మెరుగ్గా ఉంటుందని, దీంతో రైతులు తమ పంట ఉత్పత్తులను సునాయసంగా మార్కెట్‌కు తరలించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, నాయకులు బందెల వెంకటయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, తిమ్మిడి హనుమంతరావు, కేలోత్ లక్ష్మణ్, పి.వెంకటస్వామి, కోలేటి నాగేశ్వరరావు, కమ్మకోమటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రానికి రెండు రోజుల సెలవు

నేలకొండపల్లి: వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని సీసీఐ కేంద్రానికి రెండు రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మాట్లాడుతూ.. 25న క్రిస్మస్, 26న బాక్సింగ్ డే ఉన్నందున్న కొనుగోళ్లు జరగవన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని పలుప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శాంతా క్లాజ్ వేషధారణలో వివిధ రంగుల వస్త్రధారణలో అలరించారు. అనంతరం ఆయా పాఠశాల యాజమాన్యాలు కేక్ కట్ చేసి పండుగ ప్రాధాన్యతను వివరించారు.

- సాక్షి నెట్‌వర్క్


బెరాకా చర్చిలో కేక్ కట్ చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు


ఖమ్మంరూరల్: స్ప్రింగ్‌లీఫ్‌లో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు


స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న కరస్పాండెంట్ కృష్ణచైతన్య


రెజొనెన్స్ శ్రీనగర్‌లో కేక్ కట్ చేస్తున్న డైరెక్టర్ శ్రీధర్‌రావు


రెజొనెన్స్ శ్రీనివాసనగర్ వేడుకలో పాల్గొన్న డైరెక్టర్లు నాగేంద్రకుమార్, నీలిమ

రేపు సీపీఐ ఆవిర్భావ వేడుకలు


ఖమ్మంఅర్బన్: మాట్లాడుతున్న పగడాల మల్లేష్

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంఅర్బన్/ఖమ్మం రూరల్/కూసుమంచి: ఈనెల 26న నిర్వహించే సీపీఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు ఎండీ.మౌలానా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం, పగడాల మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి మంగళవారం పిలుపునిచ్చారు. ఈనేపథ్యాన ఖమ్మంలోని నర్సింహస్వామి గుట్ట సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సలాం, కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో మల్లేష్, ఖమ్మంరూరల్ మండలంలోని గొల్లగూడెంలో జరిగిన సమావేశంలో ఎండీ.మౌలానా, కూసుమంచిలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో రామ్మూర్తి మాట్లాడారు. తాడిత, పీడిత ప్రజల పక్షాన అండగా నిలుస్తూ వంద వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సీపీఐ అని తెలిపారు. ఈ నెల 26న జరిగే ఉత్సవాల ప్రారంభ సభకు కార్మికులు, కర్షకులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు యానాలి సాంబశివారెడ్డి, నూనె శశిధర్, షేక్.చానా, జ్వాల నర్సింహారావు, సతీష్‌రెడ్డి, శేఖర్ నాయక్, ఎండీ రెహమాన్, రమణ, మడుగుల నాగేశ్వరరావు, కంపసాటి వెంకన్న, నర్సింహారావు, శీలం నాగేశ్వరరావు, సిద్ధం శ్రీను, రాపోలు ఏడుకొండలు, ఎల్లమ్మ, లక్ష్మి, భిక్షం, బుట్ట బాబు, మిడకంటి చినవెంకటరెడ్డి, కాశబోయిన నర్సయ్య, ఉపేందర్, మారుతి వెంకటనర్సయ్య, రామాంజనేయులు, భూక్యా నర్సింహా, జిల్లా లింగయ్య, మల్లేష్, జగన్, తేలు పిచ్చయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, పాండురంగాచారి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంలో చేరిక

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురంతండాలో మంగళవారం పలువురు సీపీఎంలో చేరగా.. పార్టీ నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, గ్రామ శాఖ నూతన కార్యదర్శి తేజావత్ కిరణ్, సంజయ్, రామారావు, భూక్యా నాగేశ్వరరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో మెరుగైన సేవలు


సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ దయామణి

కామేపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలని ఐసీడీఎస్ సీడీపీఓ దయామణి అన్నారు. మంగళవారం ముచ్చర్ల రైతువేదికలో కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కామేపల్లి, కారేపల్లి, ఏన్కూర్ మండలాల అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని, సూపర్‌వైజర్లు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు క్రిష్ణకుమారి, లక్ష్మి, గీతాబాయి, వెంకటరమణ, దేవేంద్ర, రాధ, భవాని తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన సర్వే పూర్తి చేయాలి


నేలకొండపల్లి: మంగాపురంతండాలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

- నేలకొండపల్లి: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. మండలంలోని మంగాపురంతండా, నాచేపల్లి, బైరవునిపల్లి గ్రామాల్లో మంగళవారం సర్వేను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేయడంతో పాటు లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సర్వే బుధవారంతో ముగియనున్న నేపథ్యాన దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారం అందించి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
- తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి, సుబ్లేడు గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం తహసీల్దార్ పీ.వీ.రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.